ఎఫ్ఎల్ఎన్‌పై పర్యవేక్షణ మానుకోవాలి

బషీరాబాద్,నవంబర్ 26,ప్రభాతవార్త: ప్రాథమిక పాఠశాలల్లో చేస్తున్న తనిఖీలు తక్షణమే మానుకోవాలని బషీరాబాద్ మండల పిఆర్టియు అధ్యక్షుడు నర్సింహ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమంలో భాగంగా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి పాఠశాలల్లో చేస్తున్న తనిఖీలవల్ల విద్యార్థులకు ప్రశాంతంగా పాఠాలు బోధించలేకపోతున్నామన్నారు.అధికా ఒత్తిడి వల్ల మానసిక ప్రశాంతత కోల్పోతున్నామని తెలిపారు.ఇప్పటికే రాష్ట్రస్థాయి అధికారులు,జిల్లా స్థాయి అధికారులు, మండలంలో నోడల్ ఆఫీసర్,మండల విద్యాధికారి,సిఆర్‌పి లు,డిఆర్‌పి లు పాఠశాలల్లో నిర్వహిస్తున్న తనిఖీల వల్ల భయభ్రాంతులకు గురవుతున్నామన్నారు.ఇప్పటివరకు పాఠశాలలకు ఎలాంటి గ్రాంట్స్ విడుదల చేయకుండా పాఠ్యప్రణాళిక రాయాలి, టిఎల్‌యం తయారు చేసుకొని బోధించమని చెబుతున్నారని పేర్కొన్నారు.కొన్నిచోట్ల ఎకోపాధ్యాయులతో పాఠశాలలు కొనసాగుతున్నాయని తెలిపారు. తరగతికి ఒక ఉపాధ్యాయుని ఇచ్చినప్పుడే ఈ కార్యక్రమం ఫలితాలు సాధిస్తుంది అని అన్నారు. ఉపాధ్యాయులను ఒత్తిడిలకు గురిచేసి ప్రోగ్రామ్ సక్సెస్ సాధించాలనుకోవడం మానుకోవాలని కోరారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైంది

-రాజ్యాంగ నిబంధనలు పాటించాలి : మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి

-భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ప్రతిజ్ఞలు..పోలింగ్‌బూత్‌లో ఓటర్ల నమోదు

-18ఏళ్లు నిండిన అర్హులైన వారందరిని కొత్త ఓటరుగా నమోదు చేయాలి

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు,సిబ్బందితో రాజ్యాంగం పట్ల విదేధయతగ ఉంటామని ప్రతిజ్ఞ చేయించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న అధికారులు, సిబ్బంది

జిల్లాలోని తూంకుంటలో పోలింగ్ బూత్‌లో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను సందర్శించి పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న కమిషనర్, సిబ్బంది,బిఎల్ఓలు, తదితరులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 26, ప్రభాతవార్త

భారత దేశ రాజ్యాంగం ఎంతో పవిత్రమైనదని, ప్రతి ఒక్కరు నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి సూచించారు. శనివారం భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో, సిబ్బంది చేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా పరిధిలోని తూంకుంట మున్సిపాల్టీలోని తూంకుంట పోలింగ్‌బూత్‌ను, దేవరయాంజాల్ పోలింగ్ బూత్‌ను, అల్వాల్ మండలంలోని మచ్చబొల్లారం పోలింగ్‌బూత్‌ను అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి కారణంగానే భారత దేశం అతిపెద్ద ప్రజాస్వామ్యంగ నిలిచిందన్నారు. వ్యక్తిగత ప్రజా జీవితాల్లో రాజ్యాంగంలోని అంశాలను విధిగా పాటించాలని సూచించారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడు జీవించటానికి సమాన హక్కులు కల్పించిందని, రాజ్యాంగ సూత్రాల పట్ల అందరు అవగాహన కల్గి ఉండాలని ఆయన సూచించారు. భారత రాజ్యాంగం పట్ల విధేయతతో నడుచుకుంటామని, రాజ్యాంగంను గౌరవిస్తామని అధికారులు,సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ వెంకటేశ్వర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని తూంకుంట, దేవరయాంజాల్, మచ్చబొల్లారంలోని పోలింగ్ బూత్‌లను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి సందర్శించి పరిశీలించారు. జిల్లాలో అర్హులైన వారందరిని ఓటరుగా నమోదు చేయాలని, ఇంటింటికి తిరిగి 18సంవత్సరాలు నిండిన వారిని బిఎల్ఓలు వారిని ఓటరుగా చేర్పించాలన్నారు. అర్హత ఉన్నవారంత ఓటరుగా నమోదు చేసుకోవాలని యువతీ, యువకులు అందరు కూడ బాధ్యతగ భావించి ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు పోలింగ్‌బూత్‌లలో ఓటరు నమోదు క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. బిఎల్ఓలు కొత్త ఓటర్లను చేర్పించుకున్న వారి వివరాలను ఆయన బిఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. మృతిచెందిన వారి పేర్లు తొలగించాలని, వివాహం జరిగి వలస వెళ్లిన వారి పేర్లు రెండు చోట్ల ఓటరుగ ఉంటే తొలగించాలన్నారు. యువతీ,యువకులను, దివ్యాంగులను, ట్రాన్స్‌జండెర్లను ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావుఇవ్వకుండ జాగ్రత్తగ వ్యవరించాలన్నారు. బిఎల్ఓలు ఇంటింటి సర్వేలు చేసి మార్పులు, చేర్పులకు అవకాశం కలుగుతుందన్నారు. బిఎల్ఓలు అందుబాటులో ఉండి నూతన ఓటర్లను నమోదు చేయాలన్నారు. బూత్ లేవల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది కూడ అందుబాటులో ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి ఆదేశించారు. ఏమైనా సవరణలు ఉంటే చేసుకోవాలని ఆయన సూచించారు. బూత్‌లేవల్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కోటిరెడ్డి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....అంబేద్కర్ ఆధ్వర్యంలోని ముసాయిదా కమిటీ కృషి వలన మనకు ప్రపంచంలోనే బలమైన రాజ్యాంగం నిర్మించడం జరిగిందని ఈ రాజ్యాంగానికి 26-11-1949 భారత ప్రభుత్వం ఆమోదముద్ర వేయడం జరిగిందని పేర్కొన్నారు.అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.సమజానికి ఉపయోగపడుతున్న రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదివి తెలుసుకోవాలి రాజ్యాంగాన్ని గౌరవించాలని చట్టాన్ని పరిరక్షించే బాధ్యత పోలీస్ వారిపై పెట్టింది. ప్రభుత్వం కాబట్టి ప్రజల మాన,ధనా,ప్రాణ రక్షణ మనపైన ఉంటది కాబట్టి మనమందరం రాజ్యాంగాన్ని ప్రజలందరూ తెలుసుకునే విధంగా అవగాహన కల్పించాలని రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

సంచార జాతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సంక్షేమ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సంచార జాతుల దేశ సంక్షేమాభివృద్ధి బోర్డు మెంబర్ తుర్క నర్సింహ్మ,పాల్గొన్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 26, ప్రభాతవార్త

సంచార జాతుల అభివృద్ధికి, వారి అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని వాటిని వినియోగించుకోవాలని సంచార జాతుల దేశ సంక్షేమాభివృద్ధి కేంద్ర కమిటీ బోర్డు మెంబర్ తుర్క నర్సింహ్మ సూచించారు. సంచార జాతులతో పాటు వారికి సంబంధించి మిగతా వర్గాల వారిని ఆర్థికంగ అభివృద్ధి పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందని సంచార జాతి సంక్షేమాభివృద్ధి కేంద్ర కమిటీ సభ్యులు, మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎన్‌పవర్‌మెంట్ డిపార్ట్‌మెంట్ కేంద్ర కమిటీ సభ్యులు తుర్క నర్సింహ్మ పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయా సంక్షేమ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆ కేంద్ర కమిటీ సభ్యులు తుర్క నర్సింహ్మ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగ ఉన్న విముక్త,సంచార జాతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనూ సంచార జాతుల వారికి అందించి వారిని ఆర్థికంగ అభివృద్ధి పర్చటంతో పాటు వారికి కావాల్సిన సౌకర్యాలు సమకూర్చేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలలో వారిని చేర్చటం జరుగుతుందన్నారు. సంచార జాతుల వారి కుల వృత్తులు చేపట్టటంతో పాటు ఆర్థికంగ, రాజకీయంగ ఎదగాలనే చూస్తామన్నారు. ఈ విషయాలపై అవగాహణ కల్పించి తెలియజేయాల్సిన అవసరం ఉందని అధికారులకు ఆయన సూచించారు. జిల్లాలోని సంక్షేమ అధికారులు, పోలీసు అధికారులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు అందరికి చేరేలా చూడాలన్నారు. సంచార జాతుల వారు తమ వృత్తులు చేసుకుంటూ ఎక్కడెక్కడో బ్రతుకుదెరువు కోసం వెళ్తుంటారని వారిని గుర్తించి వారికి అందాల్సిన సంక్షేమ ఫలాలు అందించటమే బోర్డు లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారులు తమకు సరైన సమాచారం అందించి సహకరించాలని తుర్క నర్సింహ్మ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, డిఇఓ విజయకుమారి, జిల్లా అధికారులు వినోద్,బాలాజీ, ఎసిపి రేష్మిపేరుమాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పోడు భూముల సమస్యల పరిష్కారానికి కసరత్తులు

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ అశోక్‌కుమార్

కొడంగల్,నవంబర్ 26ప్రభాతవార్త

పోడు భూముల పరిష్కారానికి ప్రభుత్వం కసరత్తులు చేపట్టినట్లు ఆర్డీఓ అశోక్‌కుమార్ అన్నారు.పోడు భూముల సమస్యల పరిష్కారం కోసం శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశపు హాల్‌లో కొడంగల్,దౌల్తాబాద్,బొంరాస్‌పేట్ మండలాలకు చెందిన తహశీల్దార్,ఎంపీడీఓలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతు నియోజకవర్గంలోని మూడు మండలాల్లో పోడు భూములకు సంభందించి ఎన్ని ధరఖాస్తులు వచ్చాయని ఆయా మండలాలకు చెందిన తహశీల్దార్‌లను అడిగి తెలసుకున్నారు.కొడంగల్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి 344 మంది రైతులు ధరఖాస్తులు చేసుకున్నట్లు కొడంగల్ తహశీల్దార్ బుచ్చయ్య ఆర్డీవోకు తెలిపారు.అందులో 50 మంది అర్హులుగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని మిగితా ధరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అలాగే మిగితా మండలాల వివరాలను అందించాలని ఆర్డీఓ ఆదేశించారు.కార్యక్రమంలో కొడంగల్, దౌల్తాబాద్ ఎంపీపీలు ముద్దప్ప దేశ్‌ముఖ్,పటేల్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేవరయాంజాల్‌లో షీటీమ్ కార్యక్రమం

-విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన

-పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్

దేవరయాంజాల్‌లోని హైస్కూల్‌లో జరిగిన షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న షీటీమ్ అధికారులు, తదితరులు

శామీర్‌పేట, నవంబరు 26, ప్రభాతవార్త

దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీటీమ్ వారిచే విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీటీమ్ చైతన్య కార్యక్రమం జరిగింది. అయితే భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకుని ఓటర్ల నమోదు సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి హైస్కూల్‌ను సందర్శించారు. ఆ తరువాత హైస్కూల్‌లో షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు తమదైన శైలిలో పిల్లల జీవితాలు తెల్లకాగితం లాంటివని, ఏలాంటి రాతలు రాసినా స్పష్టంగ కనిపిస్తాయన్నారు. మంచి రాతలు రాసుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్ వినియోగంపై కూడ సలహాలు, సూచనలు ఇచ్చారు. మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులను ఆయన ప్రశంసించారు. నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి హనుమంత్ వివరించారు. సైబర్‌క్రైమ్ గురించి దేవేందర్ ప్రసాద్ విద్యార్థులకు సవివరంగా వివరించారు.

ఆరోగ్య తెలంగాణనే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి మల్లారెడ్డి

-సర్కారు ఆసుపత్రుల్లో మెరుగైన సదుపాయాల కల్పన

ఘట్‌కేసర్, నవంబర్ 26, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన ఆధునిక సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లోని కమ్యూనిటీ ఆసుపత్రిలో శనివారం సాయంత్రం మంత్రి మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్‌తో కలిసి టిఫా స్కానింగ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చొరవతో రాష్ట్రంలో రూ.10వేల కోట్లతో నలువైపులా 4 వెయ్యి పడకల ఆసుపత్రుల నిర్మాణం జరుగుతుందన్నారు. ఘట్‌కేసర్‌లో రూ.28 లక్షలతో అందుబాటులోకి తీసుకువచ్చిన టిఫా స్కాన్ ద్వారా పిండం ప్రధాన బాహ్య, అంతర్గత అవయవాల ఉనికిని దృశ్యమానం చేయడం జరుగుతుందన్నారు. గర్భంలో పిండం అవయవాలు అభివృద్ధి చెందుతున్నాయో లేదో తనిఖీ చేయడానికి, అదనంగా పిండం కదలికలను పరిశీలించడానికి స్కాన్ దోహదపడుతుందని తెలిపారు. టిఫా స్కాన్ ఇక్కడ లేక గర్భిణీలు ప్రైవేటు సెంటర్‌లలో రెండు మూడు వేయిల రుపాయలు ఖర్చు చేసి స్కానింగ్ చేసుకునేవారని ఇక నుంచి గర్భిణీలకు ఉచితంగా టిఫా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌కు ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి కూడా మంజూరు చేసిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి హరీష్‌రావు సర్కారు ఆసుపత్రులను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని పట్టణాల్లో బస్తీ దవాఖానాల సంఖ్యను పెంచుతున్నామని మంత్రి వివరించారు. ఈసందర్భంగా బాలింతలకు కెసిఆర్ కిట్‌ను మంత్రి చేతుల మీదుగ అందజేశారు. ఎదులాబాద్ గ్రామానికి చెందిన జవాజీ రాజుకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు రూ.60 వేల ను మంత్రి అందజేశారు. ఈకార్యక్రమంలో డిసిహెచ్ఎస్/సూపరింటెండెంట్ కోట్యానాయక్, మల్కాజ్‌గిరి ఎరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారులు నారాయణరావు, ఆనంద్, ఆర్ఏంఒ రాజేంద్రప్రసాద్, రేడియాలజిస్ట్ శ్వేత, జిల్లా ఉప ఎడ్యుకేషన్ మీడియా అధికారి వేణుగోపాల్, మున్సిపల్ చైర్‌పర్సన్లు ముల్లి పావని జంగయ్యయాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పలుగుల మాధవరెడ్డి, నానావత్ రెడ్డియా నాయక్, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సహకార సంఘ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ బట్టె శంకర్, మాజీ ఎంపిటిసి నాగులపల్లి రమేశ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, సల్లూరి నాగజ్యోతి, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, షేక్ జహంగీర్, బండారి వసంత, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె.శౌకత్ మియా, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, వైద్యులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ సిహెచ్‌సీలో టిఫా స్కానింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

టిఫాస్కానింగ్ యంత్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలి

- రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ, జడ్జీ గోవర్ధన్‌రెడ్డి.

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 26, (ప్రభాతవార్త) :

భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రట రీ, జడ్జీ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం రా జ్యాం గ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యా య సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు రంగా రెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్ కోఆర్డినే షన్ విత్ రంగారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని, వరకట్న నిర్మూలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ, జడ్జీ గోవర్ధన్‌రెడ్డి హాజరై ఆహ్వానితులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... రాజ్యాంగాన్ని అందరూ గౌరవిం చాలని, వారి హక్కులను సరైన విధంగా విని యోగించుకోవాలని ఒకవేళ వారి హక్కులను విని యోగించుకోవడంలో ఏదైనా సమస్య ఉన్న రాష్ట్ర మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మీకు ఎల్లప్పుడూ తోడు ఉంటుందని అన్నారు. అదే విధంగా రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ హరికృష్ణ భూపతి మాట్లాడుతూ... వరకట్న నిర్మూలనకై ఆహ్వానితులను ఉద్దేశించి దాని నిర్మూలనకై అందరూ సహకరించాలని వరకట్నాన్ని, మూఢనమ్మకాల వలన మహిళలకు ఏ విధంగా అన్యాయం జరుగుతుందో ఉదాహరణలతో వివరించారు. అంతకుముందు ఎన్జీవోస్, ట్రాఫిక్ పోలీస్, పారా లీగల్ వాలంటీర్స్, ప్రభుత్వం అధికార సంస్థల వాలంటరీలు వారి సంస్థ సేవల గురించి, వారి వారి చేతివృత్తుల వస్తువులను స్టాల్స్, పాంప్లెట్స్ ద్వార ప్రదర్శించారు. మూఢనమ్మకాలపై మ్యాజి క్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్రోపాలిటన్ సెషన్ జడ్జీ ఆర్.తిరుపతి, రంగారెడ్డి జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, గవర్నమెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.విద్యారెడ్డి, అడ్మిన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కస్తూ రి, బార్ అసోసియేషన్ సెక్రటరీ పి.దేవరాజ్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తులు, న్యాయ వాధులు, సైబరాబాద్ అడిషనల్ డీసీపీ నరసిం హారెడ్డి, రాచకొండ డీసీపీ వెంకటేశ్వర్లు, ఎల్బీ నగర్ ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, ప్రభుత్వ అధికార సంస్థ వాలంటీర్లు, పారా లీగల్ వాలంటీర్లు, తక్షశిలా స్కూల్ విద్యార్థులు, లా స్టూడెంట్స్, రంగారెడ్డి జిల్లా కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, న్యాయ సేవా సదన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం గురించి వివరిస్తున్న జడ్జీ.

చిల్లర రాజకీయాలు చెల్లవు .!

- త్వరలో తాండూరు మున్సిపాల్టీకి మంచి రోజులు

- 29న ప్రిన్సిపల్ సెక్రెటరీ ముందు హాజరు కావాల్సిందే

- మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ స్వప్న

తాండూరు, నవంబరు 26, ప్రభాతవార్త :

అధికార పార్టీలో ఉంటూ ప్రతిపక్ష కౌన్సిలర్లను కూడగట్టుకొని అవగాహన లేకుండా కొనసాగిస్తున్న చిల్లరాజకీయాలు ఇకపై చెల్లవంటూ మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న అన్నారు. మున్సిపల్ కార్మికులను అడ్డంపెట్టుకొని డ్రామాలు చేసేందకు ప్రయత్నించాలరని మండిపడ్డారు. త్వరలో తాండూరు మున్సిపాల్టీకి మంచి రోజులు రాబోతున్నాయని పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ.. కార్మికుల సమ్మె విషయంలో వైస్ చైర్‌పర్సన్, మరి కొందరు కౌన్సిలర్లతో కలిసి కార్మికులను తప్పుదోవ పట్టిస్తూ తనపై బురదజల్లేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. కార్మికులకు న్యాయం జరిగేవిధంగా పీఆర్సీ అమలుకోసం ఈ నెల 22న కోర్టును ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. చైర్‌పర్సన్, అధికారుల మధ్య ఆదిపత్యాన్ని గుర్తించిన న్యాయస్థానం కార్మికుల డిమాండ్ల విషయాన్ని సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విషయంపై ఈనెల 29న మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముందు హాజరుకావాలన ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. ఈ విషయంలో అధికారులు నిబంధనలు అతిక్రమిస్తే కోర్టు ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. అయితే, అంతకుముందే కోర్టు ఉత్తర్వుల విషయం తెలుసుకున్న అధికారులు కార్మికుల పీఆర్సీ డిసెంబరు వరకు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని వైస్ చైర్‌పర్సన్, వారి టీమ్ కౌన్సిలర్లు కార్మికులకు హామి ఇచ్చి సమ్మె విరమింపచేశారని ఆరోపించారు. చైర్‌పర్సన్ విషయంలో కూడ తనను తక్కువ చేసేలా మాట్లాడుతున్నారని అన్నారు. అధికారం ఉన్నంత వరకు తనకే చైర్‌పర్సన్‌గా హక్కు ఉందని స్పష్టం చేశారు. తాము చేతులెత్తితేనే చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారని వైస్‌చైర్‌పర్సన్ చెప్పుకోవడం అవగాహనలేని వ్యాఖ్యలన్నారు. ఎమ్మెల్యే వర్గంలో కేవలం 6మంది కౌన్సిలర్లు మాత్రమే గెలిచారని, ఎమ్మెల్సీ వర్గంలో 16మంది మెజార్టీ కౌన్సిలర్లు గెలిచారని గుర్తు చేశారు. మెజార్టీ కౌన్సిలర్లు అమోదిస్తేనే చైర్‌పర్సన్గఆ ఎన్నికయ్యానని తెలిపారు. అధికార పార్టీలో ఉంటూ ప్రతిపక్ష కౌన్సిలర్లతో కలిసి చైర్‌పర్సన్‌పై బురదజల్లేందుకు డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కడా లేని విధంగా అధికార పార్టీ వైస్ చైర్‌పర్సన్ ప్రతిపక్ష కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ బడ్జెట్‌ను అడ్డుకోవడం చాలా దరదృష్టకరమన్నారు. ఈ విషయం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఇకపై చిల్లర రాజకీయాలు చెల్లవని, త్వరలో తాండూరుకు మంచిరోజులు రాబోతున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 29న అన్ని విషయాలు బయటకు వస్తాయని అన్నారు. మున్సిపల్ విషయాల్లో అత్యుత్సాహం ప్రదర్శించిన అధికారులు ప్రిన్సిపల్ సెక్రెటరీ ముందు హజరుకాకతప్పదన్నారు. న్యాయం ఖచ్చితంగా గెలుస్తుందని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని, తాండూరు పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవుపలికారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ శోభారాణి, కౌన్సిలర్లు బోయ రవిరాజ్, రాము, నాయకులు పరిమల్‌గుప్తా, పట్లోళ్ల బాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ జుబేర్‌లాల తదితరులు పాల్గొన్నారు.

కంది పంటపై డ్రోన్ పిచికారీ అవగాహన

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

వ్యవసాయ పరిశోధన స్థానం తాండూర్‌లో కంది పంటపై డ్రోన్ పిచికారీ క్షేత్ర ప్రదర్శన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 200మం ది రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వ్యవసాయ పరిశోధన స్థానం తాండూర్ ప్రధాన శాస్త్రవేత మరియు హెడ్ డాక్టర్ సుధారా ణి,ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్,అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ తాండూర్ రుద్రమూర్తిలు హాజరై రైతులకు అవగాహన కల్పించారు.శాస్త్రవేత్

కరాటే విద్యార్థులను అభినందించిన సర్పంచ్ బాలమణి

శామీర్‌పేటలోని దివ్యజ్యోతి పాఠశాలలో కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించిన శామీర్‌పేట గ్రామ సర్పంచు వి.బాలమణి, పాల్గొన్న తదితరులు

శామీర్‌పేట, నవంబరు 26, ప్రభాతవార్త

కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన పలువురు విద్యార్థులను శామీర్‌పేట గ్రామ సర్పంచు వి.బాలమణి అభినందించారు. శనివారం శామీర్‌పేటలోని దివ్య జ్యోతి స్కూల్ నుంచి కరాటే పోటీల్లో పాల్గొన్న వారికి అభినందన కార్యక్రమం జరిగింది. ఈ నెల 12వ తేదీన నగరంలోని అంబర్‌పేట ఇండోర్‌స్టేడియంలో జరిగిన కరాటే పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కరాటే పోటీల్లో మాస్టర్ బాబు ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు 9మంది ప్రతిభను చాటి విజేతలుగా రాణించారు. పోటీల్లో పాల్గొన్న అమరేష్ నాయక్, సాయిచరణ్, లోకేష్‌లు ప్రథమ బహుమతిని పొందారన్నారు. సర్పరాజ్, సాయికిరణ్, నందివర్ధన్, అక్షర ద్వితీయ బహుమతులను అందుకున్నట్లు తెలిపారు. శ్రీనిధి, కౌశిక్‌లు తృతీయ బహుమతులను అందుకున్నారు. వీరికి శామీర్‌పేట గ్రామ సర్పంచు వి.బాలమణి షీల్డ్‌లు, సిల్వర్,బ్రౌంజ్ మెడల్స్‌తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక, ప్రిన్సిపల్ జ్యోతి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

మొయినాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త :

అయ్యప్పస్వామి ఆశిస్సులు అందరిపై ఉండాలని గురుస్వామి మురళి అధ్యక్షతన ఘనంగా మయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యాక్రమం నిర్వహించారు, శనివారం మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామ సన్నిధానంలో తాండూర్ ప్రాంతానికి చెందిన వినోద్ శర్మ చేతుల మీదుగా 22వ మహపడిపూజ కార్యాక్రమం నిర్వహించారు, భజన మండలీ చిన్నమంగళారం కుమార్ వారి బృందం అయ్యపస్వామి పాటలతో భక్తులందరిని ఆకట్టుకున్నారు, అయ్యప్ప స్వాముల బంధువులు, కుటుంబికులు స్నేహితులు, భక్తులతో హిమయత్‌నగర పడిపూజ ప్రాంగణం అయ్యప్ప నామస్వరణంతో మారుమోగింది, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు, మాల ధరించిన అయ్యప్పస్వాములు అయ్యప్ప స్వామి పాటలతో, భక్తి శ్రద్ధలతో ఆడిపాడారు, మండలంలోని వివిధ గ్రామాలాకు చెందిన సన్నిధాన స్వాములు పూజా కార్యాక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి మాల ధరించిన అయ్యపస్వాములు, వారి బంధువులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

-డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి

దోమ నవంబర్26,ప్రభాతవార్త :

దైవ చింతనలోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు.శనివారం దోమ మండల పరిదిలోని బ్రాహ్మన్‌పల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ తమ ఇష్టదైవాలపై భక్తి భావం కలిగిఉండాలని తద్వార ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మన్‌పల్లి గ్రామ నాయకులు, యువకులు,మహిళలు భారి సంఖ్యలో హాజరయ్యారు.

మండల పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

రాజ్యాంగ ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

యాచారం, నవంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రమైన యాచారంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కొప్పు సుకన్య భాష, ఎంపీడీవో విజయ లక్ష్మి, జడ్పీటీసి చిన్నోళ్ల జంగయ్య యాదయ్య, ఎంపీవో ఉమారాణి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం అన్నారు. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాజ్యాంగం దేశ ప్రజలకు హక్కులు, భాధ్యతలు కల్పించడంతో పాటు పరిపాలన విధానానికి రాజ్యాంగం మార్గదర్శకమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు.

కాంగ్రెస్ పార్టీ మున్సిపల్, మండలాల ఓబీసీ సెల్ అధ్యక్షుల నియామకం

ఘట్‌కేసర్, నవంబర్ 26, ప్రభాతవార్త:

కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ బిబ్లాక్ పరిధిలోని మున్సిపాలిటీలు, మండలాలకు ఓబీసీ సెల్ అధ్యక్షులను నియమించారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద జరిగిన సమావేశంలో జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ గువ్వల రవి ముదిరాజ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులకు నియామక పత్రాలను జారీజేశారు. ఘట్‌కేసర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులుగా ఎదులాబాద్‌కు చెందిన మెట్టు రమేశ్, పోచారం మున్సిపల్ ఓబీసీ సెల్ అధ్యక్షులుగా వరికుప్పల వెంకటేశ్, ఘట్‌కేసర్ మున్సిపల్ ఓబీసీ సెల్ అధ్యక్షులు సంగీతం భద్రయ్య, పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఓబీసీ సెల్ అధ్యక్షులుగా ఐలేశ్‌యాదవ్, నాగారం మున్సిపల్ ఓబీసీ సెల్ అధ్యక్షులుగా శ్రీనివాస్‌గౌడ్‌లు నియమితులయ్యారు. ఈసందర్భంగా వారికి రవి, మహేశ్‌గౌడ్‌ల చేతుల మీదుగా నియామకపత్రాలను అందజేశారు. పలువురు నాయకులు వారిని శాలువా, పూలదండలతో సన్మానించారు. రాష్ట్ర ఓబీసీ సెల్ సమన్వయ కర్త పవన్‌గౌడ్, సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, ఎంపిటిసి గట్టగళ్ల రవి, పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, నాగారం మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోహన్‌గౌడ్, జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, నియోజకవర్గ ఎస్‌టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, నాగేశ్‌గౌడ్, కుమార్, సత్తయ్యగౌడ్, రమేశ్, లక్ష్మయ్యగౌడ్, అంజనేయులు, ఉదయరాజు, జంగాచారీ, నాగరాజు, ప్రభాకర్, రమేశ్, శ్రావణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ సెల్ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు రవి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్

రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవాలి

శామీర్‌పేట మండలంలో

శామీర్‌పేట, నవంబరు 26, ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించి అందించిన రాజ్యాంగంను గౌరవించాల్సిన అవసరం ఉందని శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు పేర్కొన్నారు. శనివారం శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించి ఆ తరువాత భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల పరిషత్ సూపరిండెంట్ సంపత్‌కుమార్, పలువురు అధికారులు, నాయకులు పాల్గొని అంబేద్కర్ అందించిన రాజ్యాంగంను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, నియమనిబంధనలతో నడుచుకుంటామని హక్కులను వినియోగించుకుంటామని పలు విషయాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంను అందించటం వల్ల ప్రజాస్వామ్య దేశం కొనసాగుతుందని ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల సూపరిండెంట్ సంపత్‌కుమార్, ఎంపిటిసిలు ఎస్.ఇందిర, ఎ.ఇందిర, కె.అశోక్, మరి కొందరు, దళితసేన నాయకులు కె.గణేశ్, టి.బిక్షపతి, డి.బాబు, బాలేశ్, నరేశ్, రవి, నాగరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

..మూడుచింతలపల్లి మండలంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఎంపిపల్లిలో ఉన్న అంబేద్కర్ విగ్రహంకు గ్రామ సర్పంచు జామ్ రవితో పాటు పలువురు పాల్గొని నివాళులు అర్పించారు. దేవరయాంజాల్‌లోనూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించి భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో మాజీ ఎంపిటిసి బి.జైపాల్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మేడ్చల్ మండలంలో

మేడ్చల్, నవంబర్ 26. ప్రభాతవార్త ః భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగం నిర్దేశించిన నియమ నిబంధనలను అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, ఎంపిడివో పద్మావతి, ఎంపిటిసి ప్రకాష్, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మండల కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఎంపిడిఓ అరుణ

ఘట్‌కేసర్, మండలంలో

ఘట్‌కేసర్, నవంబర్ 26, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ ం 1949 నవంబర్ 26 నుంచి అమలులోకి వచ్చిందని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపితో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారత రాజ్యంగ పీఠికపై అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఎంపిపి మాట్లాడుతూ తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకుని ప్రతిజ్ఞ చేసిన ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, అధికారులు, పలువురు నాయకులు

ఎంపిడివో కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

బడుగు, బలహీనవర్గాలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ యేళ్ల అరుణ, ఎంపిఓ నందకిషోర్, ఎంపిటిసి సభ్యురాలు కొమ్మిడి శోభారాణి దామోదర్‌రెడ్డి, గట్టగళ్ల రవి, కోఆప్షన్‌సభ్యులు ఎండి.ఇక్బాల్, కార్యాలయ సూపరింటెండెంట్ పద్మలత, ఇరిగేషన్ ఏఇ పరమేశ్, ఎస్ఏ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆందోళనతో వాయిదాపడ్డ ప్రజాభిప్రాయ సేకరణ

-ముక్తకంఠంతో వ్యతిరేకత వ్యక్తం చేసిన అన్ని పార్టీలు

ప్రజాభిప్రాయ సేకరణలో ఆందోళన వ్యక్తం చేస్తున్న ఎంపిపి కొప్పు సుకన్య, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి

యాచారం, నవంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మొండిగౌరెల్లి గ్రామ సరిహద్దులో ఉన్న 141, 144 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూముల్లో మైనింగ్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ తిరుపతిరావు, మైనింగ్ అధికారులు, పోలీసులు భారీ ఎత్తున బందోబస్తు మధ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపిపి కొప్పు సుకన్య భాషా, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య. సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులతో కలిసి సమావేశం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు నరసింహ, పార్టీ నాయకులు కలిసి ముక్తకంఠంతో నిరసన వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ డౌన్, గో బ్యాక్ అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కొప్పు సుకన్య భాషా మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల నోట్లో మట్టి కొట్టేటట్లు ప్రభుత్వం కుట్ర పన్నుతుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మాసిటీతో ఇటు మైనింగ్‌తో ఈ ప్రాంతమంతా కాలుష్య కోరల్లో మృత్యు స్థలంగా మారుతుందన్నారు. హైద్రాబాద్:కు కూత వేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఈ ప్రాంతం మరింత వెనక్కి వెళ్లిపోతుందన్నారు. అనంతరం జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఇంతకు ముందే మైనింగ్ జోన్ ఏర్పాటును అడ్డుకుంటామని స్పష్టం చేశారన్నారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేయడంతో ప్రజా కార్యక్రమాన్ని వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

సమస్యల పరిష్కారానికే శుభోదయం

షాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త :

గ్రామాల్లో ప్రజాసమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారానికే శుభోదయం కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శనివారం మండల పరిధిలోని నాందార్‌ఖాన్‌పేట్, దామర్లపల్లి, లింగారెడ్డిగూడ, సాయిరెడ్డిగూడ గ్రామాల్లో పర్యటించి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించి, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. .కొన్ని చోట్ల విద్యుత్, డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్లు శ్రీనివాస్‌గౌడ్, స్వప్నసర్సింహ్మారెడ్డి, ఎంపీడీవో అనురాధ, ఎంపీవో హన్మంత్‌రెడ్డి, డీఈ, ఏఈలు శ్రీదివ్య, నరేందర్, శారధ, ఏవో వెంకటేశం, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి....

-ఎమ్మెల్యే కాలె యాదయ్య....

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శనివారం మండలంలోని చందనవెల్లి, పేదవేడు చెరువులో చేపలను జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డిలతో కలిసి వదిలారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.



వృద్ధురాలుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, జడ్పీటీసీ

ఎమ్మెల్యేను అడ్డుకున్న చందన్‌వెల్లి భూనిర్వాసితులు....

చందన్‌వెల్లి చెరువులో చేపలను వదిలి వస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్యను చందన్‌వెల్లి భూనిర్వాసితులు అడ్డుకున్నారు. భూపరిహారం మాకు రాలేదని తగిన న్యాయం చేయాలని గత కొన్ని రోజుల నుండి రిలే నిరహార దీక్ష చేస్తున్న మమ్మల్ని ఎవరు పట్టించుకోవడంలేదన్నారు. మీరైన తమకు సరైన న్యాయం చేసి పరిహారం అందేవిధంగా చూడాలన్నారు.

డిజిటల్ చెల్లింపుల వ్యవస్థపై అవగాహన సదస్సు

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 26, (ప్రభాతవార్త) :

రంగారెడ్డి జిల్లా డీఆర్‌డీఏ కార్యాలయంలో శనివారం డీపీఎం,ఏపీఎం, మేప్మా వారికి అన్ని గ్రామాలలో వ్యాపారం, మార్కెటింగ్, ట్రేడర్స్, యుటిలిటి సర్వీస్ ప్రొవైడర్స్, వ్యక్తిగత లావాదేవిలపు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రంగారెడ్డి జిల్లా జడ్పీ సీఈఓ ఇంఛార్జీ అడీషనల్ కలెక్టర్ దిలీప్‌కుమార్, డీఆర్‌డీఓ ప్రభాకర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వ్యాపారం, మార్కెటింగ్, ట్రేడర్స్, యుటిలిటీ సర్వీస్ ప్రొవైడర్స్, వ్యక్తిగత లావాదేవీలను అన్ని డిజిటల్ పేమెంట్ ద్వారానే చేయాలని ఫ్రైస్ లెస్, పేపర్‌లెస్, పారదర్శకత, అత్యంత వేగంగా నగదు రహిత లావాదేవీలు, అవినీతి రహిత ఆర్థిక నిర్వహణ జరపాలని, మొత్తం డిజిటల్ విధానంలో ముందుకు వెళ్లేవిధంగా చూడాలని వారు సూచించారు. డీఆర్‌డీఏ ద్వారా అన్ని మండలాలలోని ఏపీఎంలతో డిజిటల్ విధానం పైన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎంలకు అందరికీ సర్వేలకు సంబంధించిన ఫార్మాట్‌లను అందించారు. ఈనెల 30వ తేది వరకు అన్ని గ్రామాలలో, పట్టణాలలో వ్యాపారం నిర్వహించే వారి వివరాలు తేలుసుకొని డీఆర్‌డీఏ కార్యాలయానికి సబ్మిట్ చేయాలని వారికి సూచించారు. సర్వే అనంతరం ఏ వ్యాపారస్థులైన డిజిటల్ విధానం ద్వారా చేయనట్లయితే వారికి బ్యాంకు ద్వారా క్యూఆర్ కోడ్ ఇప్పించి డిజిటల్ పేమెంట్ ద్వారా చేయించాలని అన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ జంగారెడ్డి, డీపీఎంలు, ఏపీఎంలు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్యామ మల్లేష్ సుడిగాలి పర్యటనలు

-టిఆర్ఎస్‌లో కలవరం

-కనుమరుగు అవుతాడనుకున్న క్యామ నేడు ప్రజల్లో

యాచారం, నవంబర్ 26 ప్రభాతవార్త

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన క్యామ మల్లేష్ టిఆర్ఎస్‌లోకి వచ్చి సర్దుమణిగా కొన్ని రోజులు ప్రచారానికి దూరంగా ఉన్నారు. గత ఆరు నెలలుగా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల ఆపసపద అంటూ ప్రజల్లో ఏదో ఒక చోట కనిపిస్తున్నారు. గతంలో ఆయనకు ఎమ్మెల్సీ ఇస్తానన్నారని, ఏదో ఒక పదవి భాధ్యత ఇస్తారని భావించారు. గత ఆరు నెలలుగా ఆయన ఏదో విశ్వాసంతో నమ్మకంతో ఒంటరిగా పర్యటనలు చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పర్యటనలను చూస్తూ ఉంటే ఏదో టిఆర్ఎస్‌లో పెనుమార్పు జరగనుందని అందరూ గుసగుసలాడుకుంటున్నారు. శనివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కుంట్లూరులో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తాడిపర్తి గ్రామంలో బైకని మల్లయ్యయాదవ్ అంతిమయాత్రలో పాల్గొని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాష, మల్లేష్‌యాదవ్, బైకని ప్రవీణ్ యాదవ్, మండలి జంగయ్య యాదవ్, శ్రీరామ్ యాదవ్, రాజేందర్ యాదవ్, ముజాకిర్, శివశంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి తగిన చర్యలు

ఘట్‌కేసర్, నవంబర్ 26, ప్రభాతవార్త:

వైద్య రంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారని అందుకు అనుగుణంగా వైద్యులు, సిబ్బంది ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆరోగ్య సేవల జిల్లా సమన్వయ కర్త (డిసిహెచ్ఎస్) మెడికల్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సిహెచ్‌సీలో పనిచేస్తున్న సూపర్ స్పెషాలిటీ వైద్యులు, సిబ్బందితో ఆ యన నెలసరి సమన్వయ సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఎంహెచ్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ పిసిపిఎన్‌డిటి చట్టం, నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూ నిట్, సర్జికల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, ఎన్సిడి స్క్రీనింగ్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు, ఆర్థోశస్త్రచికిత్సలు,తదితర వైద్య సేవలపై ఆయన సమీక్ష జరిపారు. ఈసమావేశంలో సూపరింటెండెంట్ కోట్యానాయక్, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారులు నారాయణరావు, ఆనంద్, వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

భార్య సర్పంచ్...భర్త బ్లాక్‌మేయిలర్ !

-డబ్బుల కావాలంటూ ఆర్‌బిఎల్ యాజమాన్యంపై వేధింపులు

-జక్కెపల్లి సర్పంచ్ భర్త యాదిరెడ్డిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

యాలాల నవంబరు 26,ప్రభాతవార్త : యాలాల మండలం జక్కెపల్లి గ్రామ సర్పంచు నారాయణమ్మ భర్త యాదిరెడ్డి దౌర్జాన్యాలు మితిమీరిపోతున్నాయి.తన భార్య సర్పంచు పదివిని అడ్డం పెట్టుకొని యాదిరెడ్డి బ్లాక్‌మేయిలర్ అవతారమెత్తాడు.భార్య సర్పంచు అయినప్పటికీ తానే సర్పంచు అన్న చందంగా ఓవైపు అధికార యంత్రాంగాన్ని మరో వైపు గ్రామ పరిధిలోని పరిశ్రమల యాజమాన్యాన్ని బెధిరింపులకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలావ్యవహారిస్తున్నాడు.పేరుకే ఆమె సర్పంచు పెత్తనమంతా సర్పంచు భర్త యాదిరెడ్డిదే.చిన్నా చితకా పంచాయతీల నుంచి అధికారిక కార్యక్రమాల్లో అంతా తానైమితిమీరిన జోక్యం చేసుకుంటున్నాడు.అధికారికంగా సర్పంచు నారాయణమ్మ అయినప్పటికీ అనాధికారికంగా సర్పంచు యాధిరెడ్డి అని చెలాయించడం కొసమెరుపు.గ్రామ పరిధిలోని రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్(ఆర్‌బిఎల్) పరిశ్రమ యాజమాన్యాన్ని నిత్యం ఏదోవిధంగా వేధింపులకు గురి చేస్తున్నాడు.వేళాపాలా లేకుండా ఎప్పుడుపడితే అప్పుడు ఫోన్ చేస్తూ భారీ మొత్తంలో డబ్బులు కావాలంటూ బ్లాక్‌మేయిల్ చేస్తున్నాడని ఆరోపిస్తూ శనివారం ఆ పరిశ్రమ సిఇఒ బి.శ్రీనివాస్‌రెడ్డి వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశాడు.కంపెనీ సామర్థ్యం పెంచుకోవడం ప్రారంభించినప్పటి నుంచి నీటి,వాయు కాలుష్యం అంటూ కంపెనీపై లేని పోని నిందలు,ఆరోపణలు చేస్తూ భారీ మొత్తంలో డబ్బులు కావాలనీ యాదిరెడ్డి డిమాండ్ చేస్తూ బ్లాక్‌మేయిలర్ చేస్తున్నాడని సిఇఒ కలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. నీటి, కాలుష్యానికి సంబంధించిన తగు జాగ్రత్తలు తీసుకొని పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని చెప్పినా కూడా డబ్బుల కోసం యాదిరెడ్డి పనిగట్టుకొని తమ కంపెనీపై అవాస్తవాలు ప్రచారం చేస్తూ అప్రతిష్టపాలు చేస్తున్నాడని ఆయన పేర్కొన్నాడు.డబ్బులు ఇచ్చేందుకు తాము నిరాకరించడంతో కొంతమంది వ్యక్తులను కూడగట్టుకొని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (టిఎస్‌పిఎస్‌బి)కు పిర్యాదు చేస్తూ తమ కంపెనీ క్రెడిబిలిటీని దిగజారుస్తున్నారని ఆయన తన పిర్యాదులో పేర్కొన్నారు.ప్రజా శ్రేయస్సు కోసం ఆర్‌బిఎల్ ఆధ్వర్యంలో గ్రామంలో చిన్న చిన్న సమస్యలు పరిష్కరిస్తున్న క్రమంలో యాదిరెడ్డి వ్యక్తిగత స్వార్థం కోసం కంపెనీపై బురదజల్లే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.తనకు ఫోన్ కాల్ చేసి డబ్బులు ఇవ్వాలని బ్లాక్‌మేయిల్ చేస్తున్న యాదిరెడ్డిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌కు పిర్యాదు చేశారు.సర్పంచు స్థానంలో భర్తను సర్పంచుగా అన్ని కార్యక్రమాల్లో ప్రోత్సహిస్తున్న గ్రామ కార్యదర్శి తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా సామాజిక కార్యక్రమంలో భాగంగా తమ గ్రామానికి సహాయ స

ప్రణాళిక పకడ్బందీగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న టెక్నికల్ అసిస్టేంట్ లక్ష్మారెడ్డి

జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 26,(ప్రభాతవార్త): గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వార చేపట్టబోయే పనులకు సంబందించిన ప్రణాళికలు పకడ్బందిగా ఉండాలని టెక్నికల్ అసిస్టేంట్ లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జాకారం గ్రామంలో ఉపాధి హామీ ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబందించిన పనులను గ్రామసభ ద్వార ఎంపిక చేసుకోవాలని సూచించారు. గ్రామంలో 5ఎకరాలలోపు భూమి ఉన్న వారందరు తమ పొలాల్లో అభివృద్ధి పనుల కోసం ధరకాస్తు చేసుకోవాలని అన్నారు. ఉపాధి హామీ పథకంలో పూర్తి ఉచితంగ పనులు చేయనున్నట్లు ఆయన వివరించారు. అలాగె గ్రామంలోని కూలీలకు సంవత్సరంలో వంద రోజుల పని కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాణి, పంచాయితీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ వ్రతాన్ని భక్తితో జరుపుకోవాలి

-చైర్మన్ చంద్రారెడ్డి

వ్రత మహోత్సవానికి హాజరైన చైర్మన్,తదితరులు

నాగారం నవంబర్26,ప్రభావార్త : సత్యనారాయణ వ్రతాన్ని భక్తితో ఆచరించిన వారి కాపురం అష్టఐశ్వర్యాలతో ఉంటుందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఎల్ నగర్ 4వ. వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జులకంటి రమేష్ గుప్తా పుణ్యదంపతులు శనివారం సత్యనారాయణ వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ వ్రత మహోత్సవానికి చైర్మన్ చంద్రారెడ్డి హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం చైర్మన్ చంద్రారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, జూలకంటి అశోక్ గుప్తా, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గండి అంజయ్య గౌడ్, అన్నం రాజు శ్రీనివాస్, హిమాలయ యాదవ్, శ్రీధర్ ,బ్రహ్మయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

లడ్డు, కొబ్బరికాయల వేలం పాట

తలకొండపల్లి నవంబర్26,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్‌లోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామి వారి లడ్డు,కొబ్బరికాయల వేలం పాట నిర్వహించారు. ఇందులో వీరాంజనేయులు కొబ్బరికాయల వేలం 45వేల ఐదు వందల రూపాయలకు,మల్లేష్ లడ్డు ప్రసారం వేలం 21వేల ఐదు వందలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి,ఆలయ ఈఓ మోహన్ రావు,ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి,టెంపుల్ మాజీ చైర్మన్ శ్రీశైలం యాదవ్,మాజీ సర్పంచ్ యాదయ్య,మాజీ ఎంపిటిసి యాదయ్య,వెంకటయ్య,వార్డు సభ్యులు ఆంజనేయులు,గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు హరిమోహన్ రెడ్డి,నాయకులు జానయ్య, వెంకటయ్య,శ్రవణ్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,శ్రీశైలం యాదవ్,ఆదర్శ యూత్ సభ్యులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

- షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్

ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న చైర్మన్ నరేందర్.

షాద్‌నగర్, నవంబర్ 26, (ప్రభాతవార్త) : 18 సంవత్సరాలు దాటిన యువతి యువకులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఉపయోగించుకోవాలని షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ నరేందర్ అన్నారు. శనివారం పట్టణంలోని 25వ వార్డులో గల కుంటబడి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటును వినియోగించుకోవడం యువత ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హాక్కుకు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఓటు హక్కు నమోదు చేసుకోని వారికి రాష్ట్ర ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పిస్తుందని, ఈనెల 26, 27 తేదిలలో, డిసెంబర్ 3, 4వ తేదీలల్లో ప్రత్యేక కర్యాక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మాధురి నందకిషోర్, కె.సంతోష, దత్తాత్రేయ, అరుణ, ఉమాకాంత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ

శంకర్‌పల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త : శంకర్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ వికలాంగుల పాఠశాల విద్యార్థులకు శనివారం శంకర్‌పల్లి సేవా పౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్.నరేష్‌కుమార్ మాట్లాడుతూ.... వికలాంగుల పిల్లల్ని కూడా మన పిల్లలు ఇలాగే అందరిని ఆదరించాలన్నారు. సరైన ప్రోత్సహం అందిస్తే వికలాంగుల పిల్లలు కూడా సమాజంలో కీర్తిని సాధించే అవకాశం ఎంతో ఉందన్నారు. మానవతా దృక్పథంతో ఫౌండేషన్ సభ్యులు సత్తి యాదవ్ తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు సి.జైరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణేంద్రచారి, ఇందూర్, రాజు, రంజిత్‌కుమార్, రవీందర్, శేఖర్, పాఠశాల టీచర్ కమల విద్యార్థులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం ఆదర్శనీయం

గాలిగూడలో ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు, అధికారులు

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

షాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

జిల్లెడు చౌదరిగూడ మండలంలో

జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 26,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం భారత రాజ్యంగ దినోత్సవాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామ పంచాయితీలలో డాక్టర్ బీఆర్ అంబెద్కర్ చిత్ర పటానికి పూల మాళలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యంగ శరుతులను పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి మండలంలో

తలకొండపల్లి నవంబర్26,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి ,ఉప సర్పంచ్ బాలస్వామి,వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,వార్డు మెంబర్ నరేందర్,గ్రామపెద్దలు దామోదర్,కృష్ణయ్య,వెంకటయ్య,శరత్ చంద్ర శర్మ, నరసింహ, పవన్,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

చౌదర్‌పల్లి గ్రామంలో : మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో భారత రాజ్యాంగం రూపొందించిన రోజు సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ ద్యాసముని చంద్రయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రయ్య,ఎంపిటిసి తనయుడు రామస్వామి, గ్రామ సెక్రటరీ వార్డు మెంబర్ శ్రీను,ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య, మాజీ వార్డు మెంబర్ శేఖర్,కారోబార్ జాజాల శ్రీను,గ్రామ సిబ్బంది,యువకులు కృష్ణయ్య,సాయ్యన్న గౌడ్,బాబా శేఖర్ గౌడ్,ప్రసాద్ గౌడ్,రవి,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ మండలంలో

షాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త : షాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో 72వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరికి భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, ఎంపీవో హన్మంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

శంకర్‌పల్లి మండలంలో

శంకర్‌పల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త : శంకర్‌పల్లి మండల పరిధిలోని మహారాజ్‌పేట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భారత రాజ్యాంగం అవతరణ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలో డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపొందిందన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి 1950 జనవరి 26న రూపొందిందన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని సంవిధాన్ దివస అని కూడా పిలుస్తారన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండీ తాహేర్ అలీ, ఉపాధ్యాయులు కృష్ణ, రియాజ్, నాగయ్య, జ్యోతి, సులోచన, కుసుమలత, విద్యార్థులు ఉన్నారు.

షాద్‌నగర్ మండలంలో

షాద్‌నగర్, నవంబర్ 26, (ప్రభాతవార్త) : అన్ని వర్గాల వారికి సమన్యాయం చేయడానికి అహర్నిశలు కృషి చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన ప్రతి ఒక్కరి పై ఉందని ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలోని డాక్టరన అంబేద్కర్ విగ్రహం వద్ద భారత 73వ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫరూఖ్‌నగర్ మండల జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గౌరవార్థం ప్రతి ఒక్కరు రాజ్యాంగ ప్రవేశిక పీఠిక ప్రతీక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వినయ్‌కుమార్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మన్‌నాయక్, వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణగౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జూపల్లి శంకర్, మాజీ సర్పంచి గుర్రంపల్లి కృష్ణయ్య, జాంగారి రవి, ఈదులపల్లి సర్పంచి స్వామి, సింగిల్ విండో డైరెక్టర్ నందిగామ శ్రీనివాస్, దూసకల్ ఎంపీటీసీ యాదయ్య, నాగులపల్లి మాజీ ఉప సర్పంచి యాదయ్య, నాయకులు జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఎలికట్ట గ్రామంలో : శనివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో సర్పంచి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ... రాజ్యాంగ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించి భారతదేశానికి అందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలు ఎన్నటికి మరువలేనివని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు మండలంలో

ఆమనగల్లు, నవంబర్26, ప్రభాతవార్త: డా.బిఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని బార్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు యాదవ్ అన్నారు. నవంబర్ 26 పురష్కరించుకుని బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు. కోర్టు సమీపంలోని డా.బిఆర్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ విలువలపై ఉపన్యసించారు. భారత దేశ పౌరులుగా రాజ్యాంగానికి ఎల్లప్పుడూ గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో శేఖర్, మధు, కృష్ణ, రామకృష్ణ, దళిత సంఘాల జిల్లా నాయకులు విఠాయిపల్లి రమేశ్, వడ్డెమోని శివకుమార్, జంతుక కిరణ్, అల్లాజి, రాజు, రాములు, జిత్యనాయక్, శంకరయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

కొందుర్గు మండలంలో

కొందుర్గు, నవంబర్ 26, (ప్రభాతవార్త) : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మండల పరిధిలోని అన్ని గ్రామాలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీడీఓ డాక్టర్ ఆంజనేయులు పూలమాలలు వేసి సిబ్బందితో కలిసి రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రాజ్యాంగం యొక్క విశిష్టతను వివరించారు. అలాగే కొందుర్గు, విశ్వనాథ్‌పూర్, చిన్నఎల్కిచర్ల, ముట్పూర్, వెంకిర్యాల, ఉమ్మెంత్యాల, శ్రీరంగాపూర్, పులుసు మామిడి, మహాదేవ్‌పూర్, తంగళ్లపల్లి, చెర్కుపల్లి, అగిర్యాల, గంగన్నగూడ, టేకులపల్లి, పర్వతాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో అంబేద్కర్ చిత్రపటాలను సర్పంచులు పంచాయతీ కార్యాదర్శులు పూలమాలలు వేసి గ్రామస్తులతో కలిసి సమూహికంగా రాజ్యాంగ పీఠిక చదివించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, యువకులు, విద్యావంతులు, ప్రజలు, యువజన మహిళ సంఘాల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొయినాబాద్ మండలంలో

మొయినాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త : పార్టీలకు అతీతంగా రాజ్యాంగాన్ని గౌరవించాలని, రాజ్యాంగాన్ని రక్షించే బాధ్యత దేశంలోని ప్రతి పౌరుడికి ఉందన్నారు, శనివారం మొయినాబాద్ మండల కేంద్రంలోని డా.అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ఎదుట బిఎస్పి మండల కన్వినర్ చేవెళ్ల ప్రభుచరణ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సహన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రభుచరణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు, రాజ్యాంగం, డా. బీఆర్.అంబేద్కర్‌లను రాజకీయ పార్టీలకు అతీతంగా చూడాలని, ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు, ఈ కార్యక్రమంలో మండల బీవిఎఫ్ కన్వినర్ విక్రమ్‌రాయ్, అజీజ్‌నగర్ గ్రామస్థులు దర్గ ప్రసాద్, రవి, అమ్జాపూర్ గ్రామస్థులు, అజేయ్, సురేష్, హిమాయత్‌నగర్ గ్రామస్థులు రవి ఆర్యా, ఎన్కేపల్లి గ్రామ బిఎస్పి నాయకులు సిఎచ్ ప్రశాంత్, న్యాలటి ప్రసాద్, న్యాలటి నరేష్, ఎన్గని రమాకాంత్, బి.శ్రీకాంత్, కాడిగళ్ల ప్రణేయ్ పాల్గొన్నారు.

రాజ్యాంగ ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, తదితరులు

అంబేద్కర్‌కు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సర్పంచి సాయిప్రసాద్, తదితరులు

ఆమనగల్లులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బార్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు

చిన్నఎల్కిచర్లలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సర్పంచి సంధ్యరాణి

మొయినాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బిఎస్పీ నాయకులు

ఉప్పల ట్రస్టు ఆరోగ్య శిబిరం

ఆమనగల్లు, నవంబర్26, ప్రభాతవార్త: మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తలకొండపల్లి జడ్పిటిసి, ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక చైర్మన్ ఉప్పల వెంకటేశ్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తలకొండపల్లి ఎంపిపి నిర్మళశ్రీశైలంగౌడ్‌తో కలిసి ఉప్పల వెంకటేశ్ శిబిరాన్ని ప్రారంభించగా, కామినేని ఆసుపత్రి వైద్యులు ఉప్పల వెంకటేశ్ కుమారులు డాక్టర్ ఉప్పల అఖిల్, ఉప్పల అనిల్ వైద్య బృందం శిబిరానికి హాజరైన 425 మందికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణి చేశారు. ఈసంధర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప్పల వెంకటేశ్‌గుప్త మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శ్రద్ధ వహించాలని సూచించారు. ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సమాజ సేవలను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే మంగళపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వ హించామని తెలిపారు. సమాజ సేవలో ఉన్న సంతృప్తి మరెక్కడా లభించదన్నారు. పేదలకు సేవలందించడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో స్పోర్ట్స్ దుస్తుల పంపిణి....

ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫాం దుస్తులను ఉచితంగా అందజేసింది. తలకొండపల్లి జడ్పిటిసి, ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక చైర్మన్ ఉప్పల వెంకటేశ్ దుస్తులను సమకూర్చి శనివారం విద్యార్థులకు అందజేశారు. కాగా నియోజకవర్గంలోని పలు మండలాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా దుస్తులను పంపిణి చేస్తున్నారు. అందులో భాగంగానే మంగళపల్లి ప్రభుత్వ పాఠశాలలో దుస్తులను పంపిణి చేశారు. ఈసందర్భంగా మంగళపల్లి గ్రామస్తులు ఉప్పల వెంకటేశ్‌గుప్తను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్‌నాయక్, ఆవోపా రాష్ట్ర అధ్యక్షులు శంకర్, ఐశ్వర్య, సుదీప్, తేజస్విని, వల్లభ, ఇమ్రాన్, లలితజ్యోతయ్య, శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ దార్ల చిత్తరంజన్‌దాసు, నాగిళ్ళ జగన్, దేరంగుల గణేశ్, వెంకటేశ్, కొర్ర కృష్ణ, కిషోర్‌నాయక్, గణేశ్‌గౌడ్, యాదయ్య, మహేందర్, వెంకట్, మహేశ్, మధు, వినోద్, మహేశ్, మల్లేశ్, హరికృష్ణ, శివ, లక్ష్మణ్, నరేందర్, రవితేజ, శ్రీకాంత్, శ్రీను, బాను కార్తిక్, ప్రదీప్, నరేశ్, నవీన్ తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేశ్‌గుప్త

ఆధ్యాత్మిక సేవల్లో శివశంకరుడు

-అయ్యప్ప దేవాలయ నిర్మాణ పనులకు భారీ విరాళం

గురుస్వామి సతీషన్ నాయర్‌కు రూ.2లక్షల నగదు అందజేస్తున్న మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్

నందిగామ నవంబర్26,ప్రభావార్త : స్పందించే దాన గుణం ఎల్లప్పుడు పరిమళిస్తుందనడానికి నిలువెత్తు నిదర్శనం ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్ ,నందిగామ మండల కేంద్రం శివారులో కొత్తగా పునర్మిస్తున్న అయ్యప్ప దేవాలయానికి రూ.5లక్షల విరాళంగా ప్రకటించి,రూ.2లక్షల నగదును గురుబ్రహ్మ శ్రీశ్రీశ్రీ సతీషన్ నాయర్‌కు అందజేశారు. ఎదిగిన కొద్ది ఒదగాలన్న సున్నిత భావంతో రాజకీయాల్లో ప్రజాసేవకు అంకితమై ఉమ్మడి నందిగామ,కొత్తూరు మండలాల అభివృద్ధికి నందిగామ ఎంపిపి ప్రియాంక,ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్ దంపతులు సేవలందిస్తూ ప్రజల గుండేల్లో చరగని ముద్రవేసుకున్నారు. రాజకీయాల్లో ప్రజాసేవకులుగా,ఆధ్యాత్మిక చింతనతో సమాజసేవకు,జన వికాసానికి ఇరువురు దంపతులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రియాంక శివశంకర్ గౌడ్‌లు మాట్లాడుతూ...హరిహార సుతుడు అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి తమ వంతు ఉడుత భక్తిగా విరాళం అందజేయడం తమ పూర్వ జన్మ సుకృతమన్నారు. అయ్యప్ప దీవెనలతో ప్రజలందరికి శుభాలు కల్గి ఆయూరారోగ్యాలు ప్రసాదించాలని వేడుకుంటున్నారు. ఆలయ నిర్మాణ పవిత్ర యజ్ఞానికి శ్రీకారం చుట్టిన దేవాలయ కమిటీ సభ్యులకు,విరాళాలు అందిస్తున్న దాతలకు ప్రియాంక శివశంకర్ గౌడ్ దంపతులు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

విద్యార్థుల అభివృద్ధే.. దేశాభివృద్ధి...

షాద్‌నగర్, నవంబర్ 26, (ప్రభాతవార్త) : నేటి సమాజంలో విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా మహిళ శిశుసంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్, కేశంపేట మండల జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక కాకతీయ హైస్కూల్‌లో నిర్వహించిన చిల్డ్రన్స్‌డే కార్యక్రమానికి జిల్లా మహిళ శిశుసంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్, కేశంపేట మండల జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నేటి జనరేషన్‌లో చిన్నారులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రతి ఒక్కరు చదువులతో పాటు ఇతర క్రీడానైపుణ్యాల్లో సహితం రాణిస్తున్నారని ఆమె కొనియాడారు. విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తేనే రాష్ట్రమైన దేశమైన అభివృద్ధి చెందుతుందని, వారి అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల ప్రోత్సహం ఎంతో అవసరమని అన్నారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారాణలో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల వేషధారాణలో ఉన్నా చిన్నారులతో జడ్పీటీసీ తాండ్రవిశాల, తదితరులు

ఛత్రపతి శివాజీ విగ్రహానికి దాతల విరాళాలు

ఛత్రపతి శివాజీ విగ్రహానికి విరాళం అందజేస్తున్న దాత

శంకర్‌పల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త : ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు మహాత్కార్యాన్ని తలపెట్టిన మహాలింగాపురం యువతకు తనవంతు సహాయంగా రూ.21వేలను మహాలింగాపురం ఎంపీటీసీ భవాని యాదగిరి శనివారం గండు అనంత్‌రెడ్డికి అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు గోపాల్‌రెడ్డి, చంద్రయ్య, రాఘవేందర్‌రెడ్డి, భీంరావ్, బీపాల్, వీరారెడ్డి, రాంచెందర్, మాణిక్యం, ప్రదీప్, చంటి, సందీప్, ఉపేందర్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

శంకర్‌పల్లి అయ్యప్పపడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

శంకర్‌పల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త : శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామంలో శనివారం ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి నివాసంలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈపూజా కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాన్ని స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో స్వాములు రాఘవేందర్, లింగం గురుస్వాములు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

పరిగి నవంబర్26,ప్రభాతవార్త :
రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో వివిధ పార్టీల నాయకులు చేరుతున్నారని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం పరిగి మండలం రూప్ ఖాన్ పేట గ్రామం నుండి 150మంది కార్యకర్తలు బిజెపి,కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచుకున్నారు.ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీల నాయకులకు పార్టీ కడువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్,పరిగి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఆంజనేయులు, ఎంపిపి అరవిందరావు,సీనియర్ నాయకులు ప్రవీన్ రెడ్డి, రాష్ట్ర యువ నాయకులు అనిల్ రెడ్డి,పాల్గొన్నారు.

రోడ్డుపై తోపుడు బండ్లు నిలిపితే కఠిన చర్యలు

-తాండూర్ పట్టణ సిఐ రాజేందర్ రెడ్డి

తోపుడు బండ్లను తొలగింపజేస్తున్న సీఐ రాజేందర్‌రెడ్డి

తాండూర్ టౌన్ నవంబర్26,ప్రభాతవార్త :
తాండూరు పట్టణంలోని ప్రధాన రోడ్లపై రోడ్డుకు వారధిగా తోపుడు బండ్లు గాని వాహనాలు నిలుపుతే కఠిన చర్యలు తప్పవని పట్టణ సిఐ రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. శనివారం తాండూరు పట్టణ ప్రధాన రోడ్లపై రోడ్డుకు వారధిగా నిలిపిన తోపుడుబండ్లను తొలగింప చేశారు.ఈ సందర్భంగా సీఐ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...రోడ్డుకు వారధిగా ఇష్టానూసారంగా తోపుడు బండ్లు నిలిపితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. అదేవిధంగా రోడ్డుపై ద్విచక్ర వాహనాలు కూడా నిల్పరాదని పేర్కొన్నారు.రోడ్డుపై ఇష్టానూసారంగా వాహనాలు నిలిపితే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

కళ్యాణలక్ష్మి పేదలకు వరం

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ, ఎంపీపీ

షాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త :
ఆడపిల్లల పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు పడే కష్టాన్ని కళ్లారా చూసిన సీఎం కేసీఆర్ నిరుపేదలకు కళ్యాణలక్ష్మితో భరోసా ఇస్తున్నారని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 31 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేయడంతో బంగారు తెలంగాణగా మార్చడంలో సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించాడన్నారు. నిరుపేదల అభ్యున్నతికి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా పథకాలు, ఆసరా పెన్షన్లు ఇస్తు నిరుపేదలకు అండగా నిలిచారన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ అన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమాభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, సత్యనారాయణ, ఎంపీడీవో అనురాధ, డిప్యూటీ తహసీల్దార్ మధు, జూనియర్ అసిస్టెంట్ రాంబాబు తదితరులు ఉన్నారు.

ప్రారంభమైన వరి కొనుగోలు కేంద్రం

బషీరాబాద్,నవంబర్ 26,ప్రభాతవార్త:
బషీరాబాద్ మండల పరిధిలోని నావంధ్గి,దామర్చెడ్, మైల్వార్ గ్రామాలల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వెంకట్ రాంరెడ్డి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల క్షేమం కోరుతూ మీ గ్రామాల్లోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటంతో రైతన్నలకు శ్రమ,భారం తగ్గిందన్నారు.వరి విక్రయించే రైతులు తేమ లేకుండా ఎండబెట్టి తీసుకురావాలని అన్నారు.గ్రేడ్ ఏ మద్దతు ధర 2060 కాగా గ్రేడ్ బి మద్దత్తు ధర 2040 అని పేర్కొన్నారు.వరి కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఎవరు గొడవ పడకుండా తమ సిబ్బందికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఈవో వెంకటయ్య,బందెప్ప, డైరక్టర్లు హన్మంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,పాండురంగ గుప్తా, పూజారి శేఖపయ్య స్వామి,గ్రామస్తులు సిద్రామప్ప, తమ్మణ,మాసిరెడ్డి,కాంసాన్ పల్లి బలరాం,శివరాం,ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులైన విద్యార్థులు

బషీరాబాద్,నవంబర్ 26,ప్రభాతవార్త:
బషీరాబాద్ మండల పరిధిలోని కుప్పన్ కోట్ తండాలో గల మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు శనివారం నాడు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఒకరోజు ఉపాధ్యాయ బాధ్యతలు చేపట్టిన విద్యార్థులు మాట్లాడుతూ వారి అనుభవాలను పంచుకున్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మౌలాన,గ్రామస్థులు చందర్ నాయక్,గోపాల్ ఉన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తొలిమెట్టు కార్యక్రమం

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
చిన్నారి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఒకటి నుండి ఐదో తరగతి వరకు అమలు చేస్తున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలలో పరిశీలన చేస్తున్న సమయంలో ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలు సోపానల ప్రకారం బోధిస్తున్నారా.టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను ఉపయోగిస్తున్నారా ఉపాధ్యాయుడు బోధిస్తున్న సమయంలో విద్యార్థుల ప్రతిస్పందనలు ఏ విధంగా ఉన్నాయో పరిశీలన చేసి వారికి తగిన సూచనలు ,సలహాలు అందజేయాలని జిల్లా విద్యాధికారిని రేణుక దేవి తెలిపారు.శనివారం తొలిమెట్టు రిప్రెషర్‌పై వికారాబాద్ డైట్ నందు జిల్లాలోని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విధ్యాధికారి రేణుక దేవి మాట్లాడుతూ...స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు బయోమెట్రిక్ దృష్టి కేంద్రీకరించాలని బయోమెట్రిక్ ఎవరైనా ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తే తగిన విధంగా చర్య తీసుకోబడుతుందని తెలియజేశారు.జిల్లా ఏఎంఓ రవి కుమార్ మాట్లాడుతూ...తొలి మెట్టు కార్యక్రమంలో జిల్లా మొదటి స్థానం రావడానికి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలన్ని కూడా తనిఖీ చేసి ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థులందరికీ కనీస సామర్థ్యాలతో పాటు పుస్తకంలోని సామర్థ్యాలన్ని వచ్చే విధంగా ఉపాధ్యాయులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని తెలియజేశారు.ఈ సమావేశంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ వీరేశం ,డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ ఎండి ఉస్మాన్ అలీ, విజయ భాస్కర్ రెడ్డి,మిహిర చారి,రవి,జిల్లాలోని వివిధ కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుల పంట పొలాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి

-వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

కోట్‌పల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త :
రైతుల పంట పోలాలల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం నాడు మోమిన్‌పేట్ మండల పరిధిలోని మల్‌రెడ్డి గూడెం గ్రామంలో మీతోనే నేను అనే కార్యక్రమంలో భాగంగా అయన పర్యటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తరువాత మల్‌రెడ్డి గూడెం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడి అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. గ్రామంలో అవసరమైన చోట విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసి, వాటికి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు, పంట పొలాల్లో పలుచోట్ల వేలాడుతున్న విద్యుత్ తీగలు సరి చేయాలని అవసరమైన చోట నాతనంగా విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలని మరియు రైతుల కోరిక మేరకు పంట పంట పొలాల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ వారు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు.గ్రామంలోని బావులపైపై కప్పులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో పాడు బడ్డ ఇండ్లు తొలగించాలన్నారు.గ్రామంలో ఎప్పటికప్పుడు మురుగు కాలువలు శుభ్రం చేస్తూ. పిచ్చి మొక్కలు, తొలగిస్తూ శానిటేషన్ చేయాలన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. గ్రామంలో ప్రజల కోరిక మేరకు చేతి పంపు బాగుచేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, మిషన్ భగీరథ పైపుల లీకేజీలు వెంటనే సరి చేసి, ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని పూర్తి స్థాయిలో అందించాలన్నారు. ప్రజలు మిషన్ భగీరథ నీటిని త్రాగేలా మిషన్ భగీరథ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మిషన్ భగీరథ మంచి నీటి ట్యాంకునూ ప్రతి నెల 1,11,21 తేదీలలో కచ్చితంగా శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. గ్రామంలో అవసరమైన చోట రోడ్లు మరియు మురుగు కాలువల నిర్మాణానికి కృషి చేద్దామన్నారు. గ్రామ ప్రజలు ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకొని, వాటిని వాడుకలో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాల్‌రెడ్డి గూడెం గ్రామంలో పర్యాటిస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

బంట్వారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలో పాల్గొన్న పోలీసు సిబ్బంది, యువ నాయకులు

బంట్వారం మండలంలో

కోట్‌పల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త : బంట్వారం మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని సందర్భంగా శనివారం నాడు యువ నాయకుడు సంపత్‌కుమార్ అధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలోకెల్లా అతి పెద్ద రాజ్యాంగం మనభారత రాజ్యాంగం అని కొనియాడారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, పోలీసు సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ పాండు, రైతుబంధు మండల అధ్యక్షుడు ఖాజాపాష, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్‌కుమార్, వార్డు సభ్యులు అశోక్‌కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, దళిత మోచి మండల అధ్యక్షుడు వెంకటేశం, యువనాయకుడు, నరేష్. గోపాల్, అంజి,మంద మీద శివకుమార్. శ్రీకాంత్‌యాదవ్, జనార్ధన్, సుధాకర్, రాజు, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షులు

కొడంగల్‌లో

కొడంగల్,నవంబర్ 26ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షులు యూ.రమేష్‌బాబు, జి.జగన్ మోహన్,ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు సూర్యానాయక్,బీసీ సంఘం నాయకులు భీమరాజు,పులేందర్‌గౌడ్‌లు అన్నారు.73వ భారత రాజ్యాంగం అమలు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కుల మత వర్ణ భేదాభిప్రాయాలు లేకుండా అందరికి సమాన హక్కులు అవకాశాలు కల్పిస్తు భారత రాజ్యాంగం రాయడం జరిగిందని ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్‌బాబు,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సోమశేఖర్,కొడంగల్ నయ్యూం,సాయిలు,జి.అశోక్,పి.వెంకటయ్య,జి.రాములు,కే.బాల్‌రాజ్,చిన్నయ్య,అశోక్,కుమ్మరి సాయిలులతో పాటు కళాకారులు బాలు,రాములు,వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసెక్యూటర్లతో ఎస్పీ సమీక్ష

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
జిల్లాలోని కేసుల యొక్క కన్వెన్షన్ (శిక్ష) శాతాన్ని పెంచేందుకు పబ్లిక్ ప్రాసెక్యూటర్‌లతో ఎస్పీ కోటిరెడ్డి సమీక్షా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ...పిపి అధికారులు,పోలీస్ స్టేషన్ అధికారులు జిల్లాలో నమోదు అవుతున్న కేసులలో శిక్ష పడే శాతాన్ని పెంచాలని అందుకు పోలీస్ స్టేషన్ అధికారులు పిపి అధికారులు ఒకరితో ఒకరు అనుసంధానంగా పని చేయాలని అన్నారు.కోర్ట్‌కు సంబంధించిన రికార్డులలో ఎలాంటి పెండింగ్ పెట్టవద్దు అని ఏమైనా పెండింగ్ ఉన్నట్లు అయితే వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడే రికార్డులను చెక్ చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.మరియు కేసుల దర్యాప్తులో అధికారులు చేసే తప్పలను కూడా పిపి అధికారుల ద్వారా తెలుసుకోవడం జరిగింది.దర్యాప్తుకు అనుగుణంగా మెరుగుపర్చుకునే విధంగా శిక్షణ తరగతులు కూడా దర్యాప్తు అధికారులకు కనెక్ట్ చేస్తామని తెలియజేశారు.పోలీస్ వ్యవస్థ పిపి అధికారులు కలిసికట్టుగా పని చేస్తే నేరం చేసిన వారికి శిక్ష పడుతుందని అప్పుడే జిల్లాలో కన్వెన్షన్ శాతం పెరుగుతుందని ఎప్పుడైతే నేరం చేసినవారికి శిక్ష పడుతుంతో అప్పుడే ప్రజలకు పోలీస్ వారిపై న్యాయ స్థానంపై నమ్మకం కలుగుతుందని అందుకోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని జిల్లా ఎస్పీ పబ్లిక్ ప్రాసెక్యూటర్‌లతో సమావేశం నిర్వహించి తెలియజేశారు.కన్వెన్షన్ శాతాన్ని పెంచేందుకు పిపి అధికారులకు జిల్లా పోలీస్ తరపున ఎటువంటి సహకరమైన చేస్తామని జిల్లాలోని కేసులు కన్వెన్షన్ అయ్యే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ పిపి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

మారుమ్రోగిన అయ్యప్పస్వామి నామస్మరణ

-ఆకట్టుకున్న ప్రత్యేక వాయిద్య డోలు కళాకారుల బృందం ప్రదర్శన

-బికుమాండ్ల ధనలక్ష్మిశ్యాంసుందర్‌గుప్త దంపతుల ఆధ్వర్యంలో పడిపూజ

ఆమనగల్లు, నవంబర్26, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలో శనివారం నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజ అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. పట్టణానికి చెందిన బికుమాండ్ల ధనలక్ష్మి శ్యాంసుందర్‌గుప్త దంపతుల కుమారుడు బికుమాండ్ల సిద్దార్థ కన్నెస్వామిల ఆధ్వర్యంలో పడిపూజ ఏర్పాటు చేశారు. పట్టణ సమీపంలోని లక్ష్మివెంకటనర్సింహ్మా గార్డెన్స్‌లో పూజాకార్యక్రమం నిర్వహించారు. కన్నెస్వామి సిద్దార్థ నివాసం నుండి అయ్యప్పస్వామికి వైభవోపేతంగా పల్లకిసేవతో ఊరేగింపు చేపట్టారు. ప్రత్యేక వాయిద్య కళాకారుల బృందం డోలు ప్రదర్శనలో పూలవర్షం కురిపిస్తూ పల్లకిసేవను భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా జరిపించారు. అనంతరం వి.ఎన్ గార్డెన్స్‌లో గురుస్వాములు కృష్ణమోహన్‌ల ఆధ్వర్యంలో పడిపూజ జరిగింది. వివిధ పుష్పాలతో పూజా వేదికను అలంకరించి చూడముచ్చటగా తీర్చిదిద్దారు. అయ్యప్పస్వామి ఆలయ ఆకారంలో మండపాన్ని అందంగా ముస్తాబు చేసి భక్తి, భజన గీతాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు దాదాపు నాలుగు గంటలపాటు జరిగిన పూజలతో పరిసర ప్రాంతాలు అయ్యప్పస్వామి నామస్మరణతో మారుమ్రోగింది. దీంతో ఆప్రాంతం ఆధ్యాత్మికశోభను సంతరించుకున్నది. పడిపూజకు పట్టణ స్వాములతో పాటు ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, వెల్దండ, కందుకూరు ప్రాంతాల నుండి అయ్యప్ప, ఆంజనేయస్వామి మాలధారణభక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వీరితోపాటు సాధారణ భక్తులు భారీ సంఖ్యలో హాజరైనారు. పూజకు హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బిసి కమీషన్ మాజీ సభ్యుడు, బిజేపి రాష్ట్ర సీనియర్ నాయకులు గురుస్వామి తల్లోజు ఆచారి, బికుమాండ్ల శ్రావణి సిద్దు, బికుమాండ్ల అనుదీప్, ప్రమోద్, లీలా, జయప్రకాష్, మాధురి, కండెసాయి, హిందూ శ్రీశైలం, పాపిశెట్టి రాము, దాస్యం వంశీకృష్ణ, గాజుల శ్రీను, సాయికిరణ్, టిల్లుయాదవ్, బండయా దయ్య, బండ కృష్ణయ్య, మొక్తాల అంజయ్య, బైకని నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖాన తాళాలు పగలగొట్టిన పోరంబోకులు

- రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాల కోసం దుశ్చర్య

బస్తీ దవఖానలో విరగొట్టిన చెట్లు.

తాండూరు, నవంబరు 26, ప్రభాతవార్త : నిరుపేద ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్తీ దవఖానలో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాల కోసం కొందరు పోరంబోకులు దుశ్చర్యకు పాల్పడ్డారు. బస్తీ దవఖానా తాళాలు పగలకొట్టడంతో పాటు బయట ఉన్న చెట్లను విరగొట్టారు. ఈ సంఘటన తాండూరు మున్సిపల్ పరిధిలోని పాత తాండూరు బస్తీ దవఖానాలో శనివారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిరుపేద ప్రజలకు అందుబాటులో సకాలంలో వైద్యం అందేలా ఇటీవల పాత తాండూరులోని అంబేద్కర్‌పార్కులో బస్తీ దవఖాన ఏర్పాటు చేశారు. అయితే, ఆదివారం రాత్రి కొందరు ఆకతాయిలు దవాఖాన గేటు తాళం పగలగొట్టి లోనికి ప్రవేశించి చెట్లను విరగొట్ట విధ్వంసం చేశారు. శనివారం ఉదయం గమనించిన స్థానికులు వార్డు కౌన్సిలర్ దృష్టికి తీసుకువెళ్లారు. బస్తీ దవఖానపై పోరంబోకులు ఇలాంటి దృశ్చర్యకు పాల్పడంటం దుర్మార్గమని అన్నారు. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ నిర్వహించి ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

బషీరాబాద్,నవంబర్ 26,ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని బషీరాబాద్ తహశీల్దార్ వెంకటస్వామి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు తమ గ్రామ ప్రజలకు తెలిసేలా దండోరా వేయించాలని అన్నారు.ఓటరు నమోదు ప్రక్రియతో పాటు మార్పులు చేర్పులు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు.

నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్

ప్రయాణీకుడికి డబ్బులను అందజేస్తున్న డ్రైవర్ రాములు, అధికారులు

షాద్‌నగర్, నవంబర్ 26, (ప్రభాతవార్త) :
షాద్‌నగర్ ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ బి.రాములు తనకు దొరికిన నగదు రూ.53వేల రూపాయలను అధికారులకు అందజేసి తన నిజాయితీని చాటుకున్నాడు. శనివారం డ్రైవర్ రాములు తాను విధులు నిర్వహిస్తున్న చేవేళ్ల రూటులో ఓ ప్రయాణీకుడు రూ.53వేల రూపాయలు గల కవర్‌ను బస్సులో పడిపోయింది. ఇదీ గమనించిన డ్రైవర్ విషయాన్ని షాద్‌నగర్ డిపో అధికారులకు తెలియజేశాడు. అనంతరం తీరుగు ప్రయాణంలో షాద్‌నగర్ చేరుకున్న బస్సు డ్రైవర్ అధికారులకు నగదును అందజేశారు. దీంతో డబ్బులు పోగోట్టుకున్న ప్రయాణీకుడు గుర్రంపల్లి గ్రామానికి చెందిన రమేష్ ఆర్టీసీ అధికారులను సంప్రదించడంతో డిపో మేనేజర్ సురేఖ ఆధ్వర్యంలో డ్రైవర్ రాములు చేతుల మీదుగా ప్రయాణీకుడికి డబ్బులను అందించారు. డ్రైవర్ నిజాయితీని ఆర్టీసీ అధికారులు, ప్రయాణీకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుకుల న్యాయ విద్య కళాశాలకు విద్యార్థి ఎంపిక...

కొడంగల్ రూరల్, నవంబరు 25 (ప్రభాతవార్త)ః
సంగారెడ్డిలో గల న్యాయ విద్య కళాశాలలో కొడంగల్ మండల పరిధిలోని హుసేన్‌పూర్ గ్రామానికి చెందిన అరవింద్‌గౌడ్ సీటు సాధించాడు. లాసెట్ ఎంట్రెన్స్ రాసిన విద్యార్థుల మెరిట్ ప్రకారం వివిధ న్యాయ కళాశాలల్లో అడ్మిషన్‌లు పొందేందుకు శనివారం విడుదల చేసిన మొదటి వెబ్ అప్షన్ లిస్టులో విద్యార్థికి సీటు దక్కడంతో గ్రామస్థులు, విద్యార్థి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎంఈఓ,హెచ్ఎంలు

కొడంగల్,నవంబర్ 26ప్రభాతవార్త
విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కటి బోధనతో అలరించారు.మండల పరిధిలోని పాతాడంగల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.కలెక్టర్‌గా జయలలిత,డీఈఓగా వివేక్,ఎంఈఓగా అభిలాస్,కాంప్లెక్స్ హెచడ్‌మాస్టర్‌గా సాయి వరుణ్,సీఆర్పీగా వెంకట్రాములు, ప్రధానోపాధ్యాయుడిగా రాఘవేంద ర్,పీఈటీగా అభిలాష్,అటెండర్‌గా అరవింద్‌లతో పాటు ఉపాధ్యాయులుగా శ్రీకవణ్య,శ్రీవల్లి, శివనీల,శ్రీవాణీ, నీహారిక, శ్రీహరి, పురుషోత్తం,అదిత్యప్రసాద్ తదితరులు వ్యవహరించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ కల్వకోటి రాంరెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం మారుతినారాయణ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్యలు విద్యార్థులను అభినందిస్తు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్‌లు కల్పించాలి

-బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు

విలేకరులతో మాట్లాడుతున్న బీఎస్పీ ఇంచార్జ్

కొడంగల్,నవంబర్ 26ప్రభాతవార్త
చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్‌లు కల్పించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొడంగల్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... 85 శాతం ఉన్నటువంటి బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలు, అగ్రవర్ణాలతో పేదలు ఉన్నారని,73 సంవత్సరాలు గడిచిన బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్‌లు లేకపోవడం దుర్మార్గపు చర్య అంటూ బీసీలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి రాజ్యాంగంలో మన వాటా ఏది రాజకీయాల్లో మన వాటా ఏది అనే ఆలోచన చేసి చట్ట సభల్లో రిజర్వేషన్‌ల కోసమే పోరాటం చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బీసీలందరూ నిలువాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాల కన్నా లిఖితపూర్వకమైన రాజ్యాంగం భారత రాజ్యాంగమని, సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని స్వేచ్ఛను ధర్మ ఆచరణలో భావ ప్రకటనతో కూడిన భారత రాజ్యాంగం కులమతాల కతీతంగా అన్ని మతాలను స్వేచ్ఛనిచ్చినటువంటి భారత రాజ్యాంగం కొందరు మనువాదులు రాజ్యాంగాన్ని మార్చాలని దూషణలు చేయడాన్ని బీఎస్పీ పార్టీ తరపున ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.సమావేశంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవుల